

ప్రవాసాంధ్ర కథ

# పులిని చూసి...

## జె.యు.బి.వి.ప్రసాద్

సీతాదేవిగారు ఫోను చేసింది. వాళ్ళింటికి వాళ్ళాయన వేపు చుట్టాలబ్బాయి ఓ మూడు నెల్లు వుండటానికి వచ్చాడుట. ఆ అబ్బాయికి పదిహేడేళ్ళే అయినా, హార్వర్డు యూనివర్సిటీలో మొదటి సంవత్సరం అయిపోయిందిట. చాలా తెలివిగల వాడుట. సమ్మర్ ఇంటర్న్‌షిప్ మా వూళ్ళో రావడం వల్ల ఇక్కడకి వచ్చాడుట. మాకిష్టం వుంటే మా ఇంటికి ఆ అబ్బాయిని తీసుకువస్తుందిట. మాక్కూడా పరిచయం చేస్తుందిట.

ఇదీ ఆ సంభాషణ సారాంశం.

చెప్పొద్దూ! ఆ అబ్బాయి గురించి వినగానే నాకు చాలా ముచ్చటేసింది. అంత చిన్నతనంలోనే అంత పెద్ద చదువులు చదివేవాళ్ళ గురించి వినడమేగానీ, ఎప్పుడూ దగ్గరగా చూడలేదు. నేనెప్పుడూ పిల్లల చదువుల గురించి కిందా, మీదా పడుతుంటానని సీతాదేవిగారికి తెలుసు.

"తప్పకుండా తీసుకురండీ! ఆ అబ్బాయితో మాట్లాడాలని వుంది నాకు" అన్నాను వుత్సాహంగా.

ఆ పిల్లాడి దగ్గర్నించీ ఏమన్నా కిటుకులు తెలుసుకుని, మా పిల్లల్ని కూడా పెద్ద పెద్ద యూనివర్సిటీల్లో చిన్న వయసులోనే పడెయ్యాలనే కోరిక చిన్నగా పుట్టి, వట వృక్షమంతైపోయింది. ఆ పిల్లాణ్ణి ఎప్పుడు కలుద్దామా అని ఒకటే తహతహ.

"అయితే ఎప్పుడు తీసుకురమ్మంటారూ? ఈ రోజు సాయంత్రం మూడింటికి రమ్మంటారా?" అనడిగింది సీతాదేవిగారు.

"తప్పకుండా రండి! అంతకన్నానా?" అన్నాను మహదానందపడిపోతూ.

ఎప్పుడో గతంలో వాళ్ళబ్బాయికి చదువులో కాస్త సాయం చేశానని సీతాదేవిగారికి నా మీద పిసరంత గౌరవం. అందుకనే పిల్లల చదువుకి సంబంధించిన విషయాలు నాతో పంచుకుంటూ వుంటుందావిడ.

"ఎవర్ని రమ్మంటున్నారూ? ఏమిటీ కథా కమామీషూ?" అంటూ లోపల్నించీ వచ్చిన మా వరలక్ష్మి అడిగింది.

విషయమంతా వివరించి చెప్పాను. వరలక్ష్మి కూడా ముచ్చటపడింది. పిల్లలే నన్నోక దుండగుడిలా చూశారు. మాకిద్దరు పిల్లలు. పెద్దవాడు ఎనిమిదో తరగతి. పిల్ల ఐదో తరగతి. పిల్లలిద్దర్నీ కర్ణాటక సంగీతంలో చేర్చాము. పిల్లని భరతనాట్యంలో పడేసి, పిల్లాణ్ణి కరాటేలో పడేశాము. పిల్లలిద్దరూ ఈత నేర్చుకోవడానికి వెళతారు. వీటిలో పిల్లలు ప్రావీణ్యం సంపాదించాలనీ, గొప్ప పేరు తెచ్చేసుకోవాలనీ నాకూ, మా వరలక్ష్మికీ ఒకటే ఆశ. పిల్లలు గొప్ప వాళ్ళవాల్లని ఏ తల్లితండ్రులకుండదు మరీ?

తనకున్న సగం, సగం తెలుగు జ్ఞానంతో పిల్లాడు మా సంభాషణ తన చేతనయినట్టు అర్థం చేసుకున్నాడు.

"అలా అయితే, ఇప్పుడు నేను ఎనిమిదోతరగతి పూర్తవగానే, హార్వర్డు యూనివర్సిటీలో చేరాలా?" అన్నాడు ఏడుపు మొహం పెడుతూ.

వరలక్ష్మి ఫక్కున నవ్వింది. నేనూ నవ్వబోయి సంభాషించుకున్నాను.

"ఇప్పుడు కాదురా! నువ్వు హైస్కూల్లో బాగా చదువుకుంటే, పదకొండో క్లాసు తర్వాత కాలేజీకెళ్ళొచ్చు చక్కగా! పన్నెండు చదవక్కర్లేదు" అన్నాను ఆశ పెడుతూ.

"పన్నెండు చదవక్కర్లేద"న్న మాటలు నచ్చాయిగానీ, హైస్కూల్లో బాగా చదువుకోవాలనే విషయం మింగుడు పడలేదు వాడికి.

"అయితే నేను పన్నెండో క్లాసులో 'ప్రాం'కి వెళ్ళడం కుదరదన్న మాట!" అని నాలుగేళ్ళ తర్వాత జరగబోయేదానికి ఇప్పుడే బాధపడి పోయాడు.

పన్నెండో క్లాసు చివర్లో 'ప్రాం'అని పిల్లలందరికీ స్కూల్లో ఓ డాన్సు ప్రోగ్రాం వుంటుంది. దానికి వెళ్ళలేకపోతానేమోనని వీడి బాధ.

"అమ్మనొదిలి నేను హార్వర్డు వెళ్ళను బాబూ!" అంది చంటిది వాళ్ళమ్మని వాటేసుకుంటూ.

వాళ్ళమ్మ బాగా మురిసిపోయి పిల్లవేపు సంతోషంగా చూసింది.

"ఏమే? ఇవాళ భరతనాట్యం అడవులు ప్రాక్టీసు చేశావా?" అనడిగింది వరలక్ష్మి ముద్దుగా.

"అబ్బా! ఎప్పుడూ డాన్సు గురించే మాట్లాడుతావు. నీకంత ఇష్టం వుంటే, నువ్వు డాన్సు చెయ్యాలిగానీ, నన్నెందుకూ సతాయిస్తావు?" అంటూ గయ్యిమంది పిల్ల.

వరలక్ష్మిని భరతనాట్య భంగిమలో వూహించుకుని ఫక్కుమన్నాను.

"అబ్బ! వూరుకోండి అందరూ! సైలెన్స్!" అంటూ పిల్లాడు గట్టిగా అరిచాడు.

మా నవ్వులతో గది నిండిపోయింది.

ఆ విషయం అప్పటికి అలా విశ్రమించింది.

సాయంకాలం సీతాదేవిగారు వచ్చినపుడు పిల్లలిద్దరూ ఇంట్లో లేరు. పక్కింటి పిల్లల్తో డిస్నీ సినిమా చూడ్డానికి వెళ్ళారు. సీతాదేవిగారు వాళ్ళ చుట్టాలబ్బాయి సందీప్‌తోనూ, తన కొడుకు రాంతోనూ కలిసివచ్చారు.

వచ్చినప్పట్నించీ నేనూ, వరలక్ష్మి సందీప్ వేపే తేరిపారచూడసాగాము ఆరాధనా పూర్వకంగా. పదకొండో క్లాసు తర్వాత హార్వర్డు యూనివర్సిటీకి పూర్తి స్కాలర్‌షిప్‌తో వెళ్ళాడంటే, మామూలు కుర్రాడు కాదుకదా? ఎవరో 'దేవిపుత్రుడై' వుంటాడు మరి!

మా చూపులకి కాస్త ఇబ్బందిగా కదిలాడు సందీప్. పరిచయాలయ్యాక కాస్సేపు అతని సమ్మర్ ఇంటర్న్‌షిప్ గురించి ప్రశ్నలేశాను.

వరలక్ష్మి జాలిగా, అమాయకంగా అడిగింది, "ఏం సందీప్? ఈ ఇంటర్న్‌షిప్ కోసం నువ్వు హార్వర్డు యూనివర్సిటీ వుండే వూర్నించీ ఇంత దూరం రావల్సి వచ్చిందా? అక్కడే ఏదో పని దొరకలేదూ ఈ సమ్మర్‌కి?" అని.

వేసంకాలం శలవుల్లో హాయిగా తల్లితండ్రులతో వుండకుండా, ఇంత చిన్న వయసులో, పెద్ద వుద్యోగ బాధ్యతలు మీద వేసుకుని, ఇంత దూరం వచ్చాడే అని వరలక్ష్మికి జాలి.

**"అవునండీ! ఎప్పుడూ పని చేసుకుంటూనే వుంటాడు. ఫోన్లో టైం వేస్టు చెయ్యడం గానీ, టీవీ చూడ్డం గానీ చెయ్యడు. ఆఫీసులో సెల్‌ఫోను మీద కాల్ వచ్చినా తీసుకోడు. మా ఆయన కూడా ఈ అబ్బాయిని చూసి తెగ ముచ్చటపడతారు" సీతాదేవిగారు సంబరపడుతూ.**

"అలా కాదాంటీ! అక్కడ ఈ కంపెనీకి అప్లై చేశాను. వాళ్ళు ప్రాజెక్టు అక్కడే ఇస్తారనుకున్నాను. కానీ నాకు బాగా నచ్చిన ప్రాజెక్టు ఈ వూళ్ళో చేస్తున్నారు ఆ కంపెనీవాళ్ళు. ఆ ప్రాజెక్టు మీద ఇష్టంకొద్దీ ఇంతదూరం వచ్చాను. మా పేరెంట్సు కూడా సరేన న్నారు" అని చెప్పాడు సందీప్.

నాకయితే అతని జిజ్ఞాస అర్థం అయింది గానీ, చిన్న వయసులో తల్లితండ్రుల నొదిలెయ్యడం వరలక్ష్మికి నచ్చలేదు. అలా అని తన అయిష్టమూ ప్రకటించలేదు. "మంచి పిల్లాడండీ! ఇంట్లో కూడా, 'ఆంటీ! ఏమన్నా పని చేసిపెట్టనా?' అని అడుగుతాడు. నేనే, 'వద్దు లే బాబూ!' అంటాను. మా చిన్నాడిని దగ్గర కూర్చోబెట్టుకుని లెక్కలు చేయిస్తాడు. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుకుంటూనో, ఏదో పని కంప్యూటర్ మీ చేసుకుంటూనో వుంటాడు. పాపం రోజూ మూడు బస్సులు మారి కంపెనీకి వెళ్తాడు. గంటా నలభై నిమిషాలు పడుతుంది ఒక వేపు వెళ్ళడానికి. మళ్ళీ రాత్రి అదే మూడు బస్సుల ప్రయాణం. ఎంతో ఓపిగ్గా వుంటాడు" అని అన్ని వివరాలూ చెప్పుకొచ్చింది సీతాదేవిగారు.

నేనూ, వరలక్ష్మి కళ్ళు పెద్దవి చేసుకునీ, ఒళ్ళంతా చెవులు చేసుకునీ వింటున్నాము.

"నీకు కారు డ్రైవింగు వచ్చా? నాకు తెల్సినవాళ్ళ కారిప్పిస్తాను ఈ రెండు, మూడు నెల్ల కోసం. రోజూ మూడున్నర గంటలేం కష్టపడతావూ?" అన్నాను జాలిగా.

"నాకు కారు డ్రైవింగు రాదంకుల్! అయినా నాకు కష్టం లేదు. బస్సులో వెళుతున్నంతసేపూ నా పని చాలా చేసుకుంటాను" అన్నాడు సందీప్.

పదిహేడేళ్ళ పిల్లాడికి, అందులోనూ అమెరికాలో పుట్టి పెరిగిన కుర్రాడికి, కారు డ్రైవింగు రాదంటే, చాలా ఆశ్చర్యం వేసింది. అయినా అంత పెద్ద చదువులు చదివే వాళ్ళకి, కారు డ్రైవింగు ల్లాంటివి నేర్చుకోవడానికి టైం వుండదు కదా అని నన్ను నేను సమాధాన పరుచుకున్నాను.

"బస్‌లో కంప్యూటర్ మీద పని చేసుకుంటావా?" అనడిగాను. అయినా, అన్ని గంటలు కంప్యూటర్ మీద, ఇంటర్నెట్ లేకుండా, బస్‌లో ఏం పని చేస్తాడా అని ఆశ్చర్యం.

"అబ్బే! కంప్యూటర్ కాదు. నా పని గురించి అలా ఆలోచించు కుంటూ వుంటాను ఆ టైం అంతా" అన్నాడు.

ఒక చిన్న ఐన్‌స్టీన్నో, న్యూటన్నో చూసినట్టు చూశాం అతనివేపు భక్తిపూర్వకంగా. హార్వర్డు కుర్రాడా, మజాకానా?

"అవునండీ! ఎప్పుడూ పని చేసుకుంటూనే వుంటాడు. ఫోన్లో టైం వేస్టు చెయ్యడం గానీ, టీవీ చూడ్డం గానీ చెయ్యడు. ఆఫీసులో సెల్‌ఫోను మీద కాల్ వచ్చినా తీసుకోడు. మా ఆయన కూడా ఈ అబ్బాయిని చూసి తెగ ముచ్చటపడతారు" సీతాదేవిగారు సంబరపడుతూ.

సీతాదేవిగారి కొడుకు రాం, "అవును. నాన్నకయితే ఇలాంటి కొడుకు లేడని తెగ బాధ. నాలాంటి కొడుకు బదులు ఇలాంటి అబ్బాయి కొడుగ్గావుంటే, ఆయనకి ఎంతో కీర్తి బయట ప్రపంచంలో. దానివల్లాయన ఎంతో సంతోషించేవాడు" అన్నాడు కాస్త మంటగా.

రాం కూడా సందీప్ వయసువాడే. అయితే రాం ఈ యేడాదే కాలేజీలో చేరుతున్నాడు.

రాం మాటలు నాకెక్కడో గుచ్చుకున్నాయి. ప్రతిభావంతులైన పిల్లల్ని చూసి తల్లితండ్రులు, "అలాంటి పిల్లలు తమకి లేరే"నని బాధపడితే, ధనవంతులైన వేరే తల్లిదండ్రుల్ని చూసి పిల్లలు, "అలాంటి తల్లితండ్రులు తమకు లేరే"నని బాధపడరా? ఈ పోలిక లకి అర్థం ఏమన్నా వుందా? సొంత తల్లికన్నా "అందంగా" వుంద ని, వేరే తల్లి దగ్గరకి వెళ్ళిపోతారా, చంటి పిల్లలెక్కడన్నా?

"అలా అనకు రాం! సందీప్‌ని చూసి నాన్నగారు ముచ్చట పడ్డారంతే. ఇంకేమీలేదు" అంది సీతాదేవిగారు సర్దిచెబుతూ.


ఆ మాటలు నచ్చకపోయినా, గంటు మొహం పెట్టుకుని కూర్చు న్నాడు రాం.

సందీప్, జీవితంలో తన చిన్నతనాన్ని ఆస్వాదించలేకపోతున్నాడే మోనని కాస్త అనిపించినా, మళ్ళీ చదువులో అతని ప్రతిభకి ముచ్చట పడిపోయాను. అతనికి ఒక ఆటా, పాటా లేవు. స్విమ్మింగ్ లేదు. కారు డ్రైవింగ్ అసలే రాదు. స్నేహితులతో కాలక్షేపం అంతకన్నా లేదు. మామూలు పిల్లల జీవితంలో వున్నవి లేవే అని కాస్త మనస్సు చివుక్కుమన్నా, అంత గొప్ప చదువు కోసం అలా త్యాగం చెయ్యాల్సిందేననిపించింది.

అప్పుడు వచ్చింది అసలు విషయం మాటల్లోకి.

"నీకింత ప్రావీణ్యత చదువులో ఎలా వచ్చిందీ? పదకొండో క్లాసుకే హైస్కూల్లో అన్ని సబ్జెక్టులూ ఎలా పూర్తి చేశాడు? ఒక యేడాది ముందుగానే కాలేజీకి ఎలా వెళ్ళగలిగావూ? అసలు రహస్యం ఏమిటీ? ఏ పద్ధతి అనుసరించావు? ఎక్కడ కోచింగు తీసుకున్నావూ?" అంటూ వివరంగా ప్రశ్నలన్నీ అడిగేశాను.

అప్పుడిచ్చాడు సందీప్ ఒక ఉపన్యాసం. "ప్రతీ విద్యార్థికీ తెలివితే లుంటాయి సమానంగా. అయితే తల్లితండ్రులూ, చుట్టూ వున్న సమాజమూ వాళ్ళ మీద ఎటువంటి ప్రభావం చూపిస్తారో వారు అలా ఎదుగుతారు. చిన్నప్పట్నించీ మా తల్లిదండ్రులు నాకు చాలా సపోర్టింగా వుండే వారు. నేనేది చేసినా



తమకి ఇష్టమేననీ, నా ఇష్టాన్ని ఎప్పుడూ సమర్థిస్తామనీ' చెబుతూ, నన్ను ప్రోత్సహించేవారు. చుట్టూ వున్న టీచర్లు కూడా చాలా సపోర్టింగ్‌గా వుండేవారు. నేనిష్టపడ్డదాన్నే తామూ సపోర్టు చేస్తామనే వారు. హైస్కూల్లో కూడా నేనే సబ్జక్టులు చేద్దామనుకున్నానో, అవన్నీ చెయ్యనిచ్చారు."

"అవునండీ! సందీప్ ఐదవ క్లాసులోనే కంప్యూటర్ మీద పెరల్ లాంగ్వేజ్ నేర్చుకునేవాడుట సొంతంగా. అతని తల్లితండ్రులు దాన్నే ప్రోత్సహించేవారుట" అంది సీతాదేవిగారు సంతోషంగా.

ఇక రాం వూరుకోలేకపోయాడు.

"నేనెప్పుడు ఇంగ్లీషు పుస్తకం చదువుతున్నా, మా నాన్నెప్పుడూ, 'లెక్కలు చెయ్యి, లెక్కలు చెయ్యి' అని తిట్టేవాడు. నాకు ఒళ్ళు మండి, మా నాన్న చెప్పిన మాట వినేవాడిని కాను. దాంతో మా నాన్న చూస్తున్నప్పుడూ, చూడనప్పుడూ కూడా ఇంగ్లీషు పుస్తకాలే చదువుతూ వుండేవాడిని. దాంతో ఇంగ్లీషు చాలా సులభం అయిపోయింది నాకు. ఇంగ్లీషులోనూ, లెక్కల్లోనూ చెరో ఐదు వందల ప్రశ్నలూ ఇస్తే, ఇంగ్లీషులో నాలుగొందల యాభైకి ఎక్కువగానూ, లెక్కల్లో మూడొందలకు తక్కువగానూ కరెక్టు జవాబులు రాయగలను. నేను ఇష్టంగా చదివిన ఇంగ్లీషు పుస్తకాల్లో నాకు ఇంగ్లీషు బాగా వొచ్చేసింది. ఆ సబ్జక్టంటే ఇష్టం వొచ్చేసింది. అది బాగా చెయ్యగలనని నమ్మకం కూడా" అన్నాడు రాం.

సందీప్ నవ్వాడు.

"అదే నేను చెప్పేదీ! ఏ కారణం



నీ పేరెంట్సూ, నీ ఇంట్లో వాళ్ళు, నీ స్నేహితులూ కూడా అలాంటి భావాలనే నీ బుర్రలోకి ప్రవేశపెడుతూ వుంటారు. కాలక్రమేణా నువ్వు వాటిని సత్యాలుగా గాఢంగా నమ్ముతావు. నీ మిగిలిన జీవితం అంతా ఆ నమ్మకాల మీదే సాగుతుంది" అన్నాడు సందీప్ సీరియస్‌గా పెద్ద పెద్ద మాటల్లో.

వల్ల గానీ నీ మీద నీకు ఇంగ్లీషులో గట్టి విశ్వాసం వుంది. లెక్కల్లో లేదు. అంతేగానీ నీ బ్రెయిన్‌లో లెక్కల పట్ల లోపం ఏమీ లేదు. నీ చుట్టూ వున్న సమాజం నువ్వు ఫలానా దాంట్లో నేర్పరివి కావని చిన్నప్పట్నించీ నీకు నూరిపోస్తూ వుంటుంది. నీ పేరెంట్సూ, నీ ఇంట్లోవాళ్ళు, నీ స్నేహితులూ కూడా అలాంటి భావాలనే నీ బుర్రలోకి ప్రవేశపెడుతూ వుంటారు. కాలక్రమేణా నువ్వు వాటిని సత్యాలుగా గాఢంగా నమ్ముతావు. నీ మిగిలిన జీవితం అంతా ఆ నమ్మకాల మీదే సాగుతుంది" అన్నాడు సందీప్ సీరియస్‌గా పెద్ద పెద్ద మాటల్లో.

ఆ పిల్లాడి సీరియస్‌నెస్‌కి ముచ్చటేసింది నాకు.

"అయితే ఏమంటావు సందీప్? ఎవరన్నా సులభంగా హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్ళిపోవచ్చంటావా?" అనడిగాను ఆశగా. మా పిల్లాడి హార్వర్డ్ భవిష్యత్తు నా కళ్ళముందు రంగుల్లో కదలాడింది. పిల్ల భవిష్యత్తు గురించి ఆలోచించడానికి ఇంకా చాలా టైం వుందిగా.

"తల్లిదండ్రులూ, చుట్టూ వున్న వాతావరణం చిన్నప్పట్నించీ పిల్లల్ని సపోర్టు చేస్తూ, వాళ్ళ కిష్టమైనవి చెయ్యనిస్తూ పెంచితే, వాళ్ళు కూడా చదువుల్లో గొప్పగా రాణిస్తారు" అన్నాడు సందీప్ నమ్మకంగా.

అతను చెప్పిన మాటలు నా తలకాయలోకి బాగా ఎక్కాయి. వరలక్ష్మివేపు సాలోచనగా చూశాను. ఆవిడ అదేమీ పట్టించుకోకుండా సీతాదేవిగారితో కబుర్లలో పడింది.

***

"పొద్దున్నించీ నోరు ఇల్లు గట్టుకుని అరుస్తున్నాను, 'సంగీతం సాధన చెయ్యండర్రా' అని. వింటేగా? ఇవాళ సంగీతం క్లాసులో మీ టీచరు మిమ్మల్ని తిట్టడం ఖాయం. అప్పుడు మళ్ళీ ఏడుపు మొహాలేసుకుని వస్తారు" అంటూ వరలక్ష్మి పిల్లల్ని కేకలేస్తోంది నేనాఫీసు నించి ఇంటికొచ్చేసరికి.

పిల్లలిద్దరూ ఇబ్బంది మొహాలు పెట్టుకుని కూర్చున్నారు. ఇంకో గంటలో కర్ణాటక సంగీతం క్లాసుకెళ్ళాలి వీళ్ళు. ఆ టీచరు మామూలు టీచరు కాదు. వీళ్ళ ఒంటి మీద చెయ్యయితే వెయ్యదు గానీ, నోటితో ఎన్నో తిట్లు తిట్టి, మిగిలిన పిల్లల ముందు అవమానం చేసేస్తుంది. ఆవిడంటే మహా భయం వీళ్ళకి. అయినాసరే ఆ భయం వీళ్ళచేత సంగీత సాధన చేయించలేకపోతోంది.

మా పిల్లలిద్దరూ పక్కింటి అమ్మాయితో కలిసి వెళతారు సంగీతం క్లాసుకి. వాళ్ళ టీచరు వీళ్ళ ముగ్గురికీ 'త్రిమూర్తులు' అని పేరు పెట్టింది.

మా అబ్బాయి బ్రహ్మదేవుడు! టీచరు చెప్పిన రాగాలు వదిలేసి, కొత్త తప్పు రాగాలు సొంతంగా సృష్టిస్తాడు.

మా అమ్మాయి విష్ణుమూర్తి! తాను పట్టుకున్న తప్పురాగాన్ని వదలకుండా రక్షించుకుంటూ వస్తుంది.

మా పక్కింటి అమ్మాయి శివుడు! ఎంత మంచి రాగం నేర్పినా, దాన్ని అపస్వరాలతో పాడి నాశనం చేసేస్తుంది.

ఆ టీచరు అలాగే వీళ్ళతో వేగుతూ, వీళ్ళని కాల్చుకు తింటూ, వీళ్ళకి సంగీతం నేర్పడానికి తెగ ప్రయత్నిస్తూ వుంటుంది.

సందీప్ చెప్పిన "తల్లితండ్రుల సపోర్టింగ్" మంత్రం నా బుర్రలో కదులుతూనే వుంది.

"ఏంటర్రా పిల్లలూ? అలా అంత దుఃఖంలో కూరుకుపోయి వున్నారేం?" అనడిగాను నవ్వుతూ.

మా అబ్బాయి బాధగా నా వేపు చూశాడు. "నాన్నా! నేనీ సంగీతం నేర్చుకోను నాన్నా! నాకస్సలిష్టం లేదు ఇది. ఆ టీచరు నన్నస్తమానూ తిడుతూ వుంటుంది చెల్లి ముందర. ఎంతో ఇన్సల్టింగా వుంటుంది. కరాటే, స్విమ్మింగ్ నేర్చుకుంటాను నాన్నా. నాకీ సంగీతం వద్దు నాన్నా!" అంటూ మా అబ్బాయి బతిమాలాడు.

ఆలోచనలో పడ్డాను కాస్సేపు.

అయితే వరలక్ష్మి వూరుకోలేదు. "ఇన్నాళ్ళూ నేర్చుకుని ఇప్పుడు మానేస్తానంటావేమిట్రా?" అంటూ రాగం తీసింది.

నేను వరలక్ష్మిని వారించాను. "మొన్న సందీప్ ఏం చెప్పాడూ? పిల్లల కిష్టం లేనివి వాళ్ళమీద రుద్దకూడదని చెప్పలేదూ? పిల్లల్ని పెద్దవాళ్ళు సపోర్టు చెయ్యాలని కూడా చెప్పలేదూ? మనం కూడా మన పిల్లల్ని అంత చక్కగా పెంచితే, మన పిల్లలు కూడా హార్వర్డుకి వెళ్తారు. ఏమంటావూ?" అంటూ బోధపరిచాను.

వరలక్ష్మిక్కూడా హార్వర్డు ఆశ బాగా కలిగింది. సమ్మతంగా తలూపింది.

నేను నవ్వుతూ, "సరేనర్రా పిల్లలూ! మీకిష్టం లేనివి మీ మీద రుద్దం ఇక. మీ టీచర్‌కి ఫోను చేసి చెబుతాను ఇక మీరు సంగీతం నేర్చుకోరని. మీరు మీకిష్టమైనవి చెయ్యండి. మేం తప్పక సపోర్టు చేస్తాం" అన్నాను.

పిల్లలిద్దరి మొహాలూ మతాబుల్లా వెలిగిపోయాయి. "హుర్రే" అంటూ ఒక గావుకేక పెట్టి, నాట్యం చెయ్యసాగారు ఆనందంతో.

వాళ్ళ సంతోషం చూసి, మాకు కాస్త మనస్సు చివుక్కుమన్నా, సంభాళించుకుని, మేమూ సంతోషించాం. భవిష్యత్తు మీద గట్టి ఆశతో వున్నాన్నేను.

భవిష్యత్తు మీద ఆశంటే, గాడిద కథ గుర్తొచ్చింది.

ఒక బట్టలుతికే ఆయన దగ్గర ఒక గాడిద వుండేది. ఆయన గాడిదచేత ఎంత బరువులు మోయించినా, అది అస్సలు బాధపడకుండా

పని చేసేది. పక్కింటి గాడిదలు ఈ గాడిదని అడిగేవి, "ఎందుకూ అంతంత బరువులు మోస్తావు? ఎక్కడికన్నా పారిపోకూడదా ఇంత పని చేసేబదులు?" అని. దానికి సమాధానంగా, ఆ గాడిద, "నాకు భవిష్యత్తు మీద చాలా ఆశ వుంది" అని బదులిచ్చేది. అలా కొన్నాళ్ళకి ఆ గాడిదల బాగా నీరసించిపోయింది. మళ్ళీ నేస్తం గాడిదలు అదే ప్రశ్న అడిగాయి. అప్పుడు కూడా ఆ గాడిద, "నాకు భవిష్యత్తు మీద చాలా ఆశ వుంది" అనే సమాధానం నీరసంగా ఇచ్చింది. బట్టలుతికే ఆయన గాడిదచేత బరువులు ఇంకా ఎక్కువగా మోయించాడు. ఇక గాడిద ప్రాణాల మీద కొచ్చేసింది. రేపో మాపో అన్నట్టుగా వుంది. నేస్తం గాడిదలు, "నీ కసలు బుద్ధుందా? రేపో మాపో చచ్చేట్టున్నావు? ఏంటా భవిష్యత్తు మీద ఆశ నీకు?" అని గట్టిగా నిలదీశాయి. దానికి ఆ గాడిద, "ఈ బట్టలుతికే ఆయన కూతురు చెప్పిన మాట విననప్పుడూ, సరిగా చదువుకోనప్పుడూ, 'నువ్విలా చేస్తే, నీకు మన గాడిదనిచ్చి పెళ్ళి చేస్తాను' అని అనేవాడు. భవిష్యత్తులో ఆ రోజు ఎప్పుడొస్తుందా అని ఆశగా ఎదురుచూస్తున్నాను" అంది ఆశగా. నేస్తం గాడిదలన్నీ పకపకా నవ్వాయి దాని తెలివితక్కువతనానికి.

నా బతుకూ్కడా ఆ గాడిదలాగా అవుతుందేమోనని కాస్త భయం వేసింది.

రెండ్రోజులు పోయాక ఇంటికొచ్చేసరికి, వరలక్ష్మి తల రెండు చేతుల్లోనూ పెట్టుకుని కూర్చునుంది. ఏదో కొంప మునిగిందని అర్థం అయింది. నా మొహంలో పెద్ద ప్రశ్నార్థకం వెలిగింది. వరలక్ష్మి వేపు చూశాను.

"అది కాదండీ! పిల్లలు స్విమ్మింగు కూడా మానేస్తామంటున్నారు. కావల్సినంత స్విమ్మింగు వచ్చేసిందట. ఇంకా ఎక్కువ అక్కర్లేదుట. అదీగాక ఈ చలికాలంలో చల్ల నీళ్ల ఈత కొలనులో నేర్చుకోమంటున్నారు. చలి భరించడం వీళ్ళ వల్ల కావట్లేదుట. మా ఇష్టాన్ని సపోర్టు చెయ్యండి అంటున్నారు". అంది వరలక్ష్మి బాధగా.

గుండె బితుక్కుమంది.

"ఈ లెక్కల పిల్లాడు కరాటే, పిల్ల భరతనాట్యం కూడా మానేస్తారేమో!". అన్నాను దిగులుగా.

"అదీ ఆలోచించాను. అవి మాత్రం మానరులెండి. ఆ క్లాసుల్లో వీళ్ళ జిగ్రీ దోస్తులున్నారు. వీళ్ళు వాళ్ళని వదలరు. కాలక్షేపం కోసం ఆ క్లాసులకి తప్పకుండా వెళతారు. ఆ టీచర్లు కూడా తిట్టే టీచర్లు కారు" అంది వరలక్ష్మి కోపంగా.

మొదట్లో వాళ్ళని తిట్టి స్విమ్మింగుకి పంపుదామనిపించినా, మళ్ళీ వాళ్ళ హార్వర్డు భవిష్యత్తు గుర్తొచ్చి, నన్ను నేను శమదాయించుకున్నాను. ఈ హార్వర్డు విషయం ఇంత కష్టమా అని కూడా అనిపించింది.

"పోనీలే వరలక్ష్మీ! మొదట్లో మనకి కాస్త కష్టంగానే వుంటుందనుకుంటా! అయినా వాళ్ళ హార్వర్డు జీవితం ముందు ఇవన్నీ ఎంత? అందుకే వాళ్ళని సపోర్టు చెయ్యాలి మనం" అంటూ ఓదార్చాను.

హార్వర్డు మాటలు వరలక్ష్మికి ఈసారి, అంత సంతోషం కలిగించినట్టు లేవు.

అప్పట్నించీ పిల్లలెప్పుడూ సంతోషంతో వెలిగిపోతున్న మొహాలతో తిరగసాగారు. వాళ్ళ స్కూలు చదువుల గురించి కూడా అడగడం మానేశాము. వాళ్ళంతట వాళ్ళొచ్చి సాయం అడిగినప్పుడు మాత్రం సాయం చెయ్యడం. మిగిలిన సమయంలో వూరుకోవడం. వాళ్ళ బాధ్యతలు వాళ్ళే తెలుసుకుని, వాళ్ళ ఇష్టాలు వాళ్ళే ఏర్పరచుకుని, హార్వర్డు వెళ్ళగలిగే పిల్లల్లా తయారవ్వాలని మా ఆకాంక్ష. వరలక్ష్మి అన్నిట్లోనూ నాకు తోడుగానే వుంది పాపం.

పిల్లలకి మేమంటే ప్రేమ పెరిగిపోయింది. ఇదివరలో దగ్గరకి వస్తే, చదువు గురించి ఏమడుగుతామోనని, తప్పించుకు తిరిగేవారు. ఈ మధ్య కాలంలో వీలైనంత ఎక్కువ కాలం మాతో గడుపుతున్నారు. దిగులంతా మనసులోనే దిగమింగుకుని, వాళ్ళకి హార్వర్డు కథలూ, గట్రా చెబుతూ వుండేవాడిని. అలా కొన్ని నెలలు గడిచాయి. పిల్లలకి మా దగ్గర చనువు కూడా పెరిగింది.

ఆరోజు ఇంటికొచ్చేసరికి వరలక్ష్మి కన్నీళ్ళతో ఎదురయ్యింది.

"ఏమయిందేమయింద"ని ఆదుర్దాగా అడిగాను.

ఏమీ అనకుండా, కళ్ళు తుడుచుకుంటూ, పిల్లాడి ప్రోగ్రెస్ కార్డు నా చేతిలో పెట్టింది. ప్రతీ సబ్జెక్టులోనూ సి గ్రేడు వచ్చింది. కొన్నిట్లో సి మైనస్ కూడా వచ్చింది. ఈ గ్రేడ్లతో వీడ్ని పబ్లిక్ హైస్కూల్లో అయినా చేర్చుకుంటారో, చేర్చుకోరో! అదీ అనుమానమే.

మాటా మంతీ లేకుండా అలాగే కూర్చుండిపోయాము. అంతలో పిల్లాడు లోపల్నించీ వచ్చాడు మా దగ్గరకి. వాడి మొహంలోకి తదేకంగా చూశాను. ఆత్మ విశ్వాసం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. అసలు భయమనేదే కనబడలేదు. చదువులో మార్కులు లేవు గానీ, గుండెలనిండా ధైర్యమే వాడికి.

"ఈ సీ గ్రేడ్స్ ఏమిట్రా? ఇదివరకు కనీసం బీ అన్నా వచ్చేది కదా?" అని వీలైనంత సానునయంగా అడిగాను.

"ఏమిటో నాన్నా! ఎప్పుడూ చదువుకోవాలనిపించదు. అస్తమానూ వీడియోగేములు ఆడుకోవాలనో, టీవీ చూడాలనో అనిపిస్తుంది. చదువంటే ఆసక్తిగా వుండదు అస్సలు. అందుకే ఎనిమిదో క్లాసు తర్వాత ఒక యేడాది బ్రేక్ తీసుకుందామనుకుంటున్నాను. ఆ యేడాదంతా తీరిగ్గా ఆలోచించుకుంటాను తర్వాత ఏం చెయ్యాలో! ఏమంటావు? నాకు సపోర్టుగా వుంటావు కదా?" అన్నాడు తాపీగా.

అలాగే వాడి మొహంలోకి చూస్తూ వుండిపోయాను. ఆ లోపల పిల్లాడి గదిలోంచి సెల్‌ఫోను మోగసాగింది. వాడు లేచి తన గదిలోకి వెళ్ళాడు.



"అదేమిటోయ్ వీడు అలా అంటాడూ?"అన్నాను దిగులుగా వరలక్ష్మితో.

"నేనూ అదే ఆలోచిస్తున్నానండీ! ఈ

ఆరోజు ఇంటికొచ్చేసరికి వరలక్ష్మి కన్నీళ్ళతో ఎదురయ్యింది.
"ఏమయిందేమయింద"ని ఆదుర్దాగా అడిగాను.
ఏమీ అనకుండా, కళ్ళు తుడుచుకుంటూ, పిల్లాడి ప్రోగ్రెస్ కార్డు నా చేతిలో పెట్టింది. ప్రతీ సబ్జెక్టులోనూ సి గ్రేడు వచ్చింది. కొన్నిట్లో సి మైనస్ కూడా వచ్చింది.

తల్లితండ్రుల సపోర్టు మనలాంటి వాళ్ళకి కాదేమో! ఏదో క్లాసులోనే పెరల్ నేర్చుకున్న సందీప్‌లాంటి వాళ్ళ తల్లితండ్రులు, సమ్మర్లో ఆల్జీబ్రా చెయ్యాలా, బయాలజీ చెయ్యాలా అనే నిర్ణయం పిల్లాడికి వదిలేసి వుంటారు. ఇలాంటి సందర్భాలు, 'రోగి పాలే కోరాడు, వైద్యుడూ పాలే ఇచ్చాడు' అన్నట్టుగా వుంటాయి. మనం మన పిల్లల్ని ఇలాగే సపోర్టింగా వదిలేస్తే, వాళ్ళు ఎందుకూ పనికిరాకుండా పోతారేమో!" అంది వరలక్ష్మి సాలోచనగా.

ఇక పిల్లల చదువు సంగతి మా సొంత పద్ధతిలో పట్టించుకోకపోతే, వాళ్ళు బర్గర్ కింగ్ రెస్టారెంట్లో రొట్టెముక్కలు తిరగేసే వుద్యోగాల్లో చేరాల్సి వస్తుందేమో అని భయం కలిగింది.

"ఒరేయ్! నీ పుస్తకాలు పట్టుకురా! నువ్వు వీక్‌గా వున్న సబ్జెక్టుల్లో కలిసి చదువుదాం" అని గట్టిగా కేక పెట్టాను.

నా గొంతులోని సీరియస్‌నెస్ గ్రహించిన పిల్లాడు గదిలో తన పుస్తకాలు వెదికే పనిలో పడ్డాడు. వెంటనే ఫోను దగ్గరకు పరిగెత్తు కెళ్ళాను. సీతాదేవి గారింటికి ఫోను చేశాను.

"చెప్పండి" అందావిడ.

"ఒకసారి మీ అబ్బాయికి ఫోను ఇవ్వండి" అన్నాను.

రాం లైన్లోకి రాగానే, "రాం, నీకు ఇంగ్లీషు మాత్రమే వొచ్చి, లెక్కలు రాకపోవడమేమిటీ? అదేం సరిగా లేదు. ఇంగ్లీషు వొస్తే, లెక్కలు మాత్రం ఎందుకు రావు? నా దగ్గరకు రా. నీకు లెక్కలు చెబుతాను. అస్సలు తిట్టకుండా చెబుతాను. ఇంగ్లీషు వచ్చినట్టే, లెక్కలు కూడా వస్తాయి. లెక్కలు కూడా ముఖ్యం చదువుల్లో. ఇకనించీ లెక్కల విషయంలో అశ్రద్ధ చెయ్యకు" అంటూ ఒక చిన్న వుపన్యాసం ఇచ్చాను. •